## ‘అయ్యో! వెర్రితల్లీ అని ఒకదూకుతో చంకలోకి తీసుకున్నాను.’

# మాయింట్లో రౌండుటేబిలు

పిల్లలుగల ఇళ్ళల్లో సాధారణంగా
జరిగే సామాన్యమైన కథ.

రచయిత్రి:
శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

తీరా లెక్కడుతునుకి ఠంగ్, ఠంగ్, మని ఎనిమీదిగంటలూ వినపడ్డాయి. అందరూ అన్నాలకి వచ్చారు. ‘చిట్టి’ రాలేదు. రెండుమూడుకేకలు వేశానుకూడా! పలికితేనా! అన్నంచల్లారిపోతోంది. వస్తోందిగదా అని అందరితోపాటు తీరా వడ్డించేశాను. పెరుగుతో తేవా! లేదా? అని సాయంత్రం రెండు, మూడు, మార్లే నా అడిగింది. వంటచేస్తూంటేవచ్చి అప్పడాలు తనకు రెండుకావాలని మరీ మరీ చెప్పింది. ‘సినిమా’ టైమ్‌కూడా అయిపోతోంది. అన్నానికి రాదు.

‘కృష్ణలీల’ మావూరు వచ్చినప్పట్నుంచి, మాయింట్లోకి చిట్టితెస్తూవున్న పేపర్లు రమారమి ఓడస్తా అయివుంటాయి. రోజూ సినీమాకు వెడదామని వేధిస్తోంది, కొంచెం జనం రద్దీతగ్గేక వెడదామంటే సినీమానుంచి మొదటి ఆటకువెళ్లి తిరిగి వస్తూవున్న వాళ్లల్లోంచి తనచూపుకు లెఖ్ఖకు లొంగినమటుకు లెఖ్ఖపెట్టి ‘అమ్మా’ ఈవేళ 11, 23, యీకొంచెమే వెళ్లేరే! ఈవేళ వెడదామా! అంటూ ఒక్కలాగ వేధిస్తూంటే, దానిబాధపడలేక ఈవేళ యింట్లో అంతాబయలుదేరి యేదో మన ముదుపుకూడా చెల్లించివస్తే తీరిపోతుందని వెళ్లడానికి నిశ్చయంచేసుకున్నాము. తీరా! సమయానికి కథానాయకే కనపడదు. ఆఖరికి మాలక్ష్మన్న లేచి యిల్లు నాల్గుమూలలాతిరిగి కనపడలేదనివచ్చి తన పీటమీద కూర్చున్నాడు. దానితో మాకు కొంచెము కంగారు కలిగింది. పోనీ!

నేనుకూడా వెళ్లిచూద్దమంటే మడికట్టుకున్నాను మరి. యింకా మాఅత్తగారు ఫలహారం చేయలేదు. ఆవిడ అసలే అనుమానం మనిషి! కాస్త యెవరేనా అల్లా నడిస్తేసరి ‘తగలలేదు కదా’ అంటుంది. ‘నా ఫలారంకాందే పిల్లనిముట్టుకోకు’ సుమా అనికూడా? అంటుంది. అల్లాంటప్పుడు యెల్లాగ యివతలికిరాను! ఏమీ తోచలేదు. ‘ఇంతట్లో మావాళ్లు యిరుగు పొరుగు యిళ్లన్నీ గాలించివచ్చారు. ‘ఎక్కడాలేదు:’ ఇదే కబురు,! ‘ఆవిడకోప్పడితే పడిందని నేనుకూడా ఓమాటువీధిలోకెళ్లి యింట్లోకి వచ్చాను.’ చీకటి రాత్రిళ్లుకూడాను! ‘అందుచేత నాకు కంఠం గంభీరంగావున్నా కళ్లుమాత్రం వుండడం లేదు.’ మా ‘రాము’ చాక్కాలోడు కొక్కని యింకో రెండువీధులు కాలికి వస్తానన్నాడు.

ఇదిగో ‘నేను సినిమాకువెళ్లి పోతున్నాను’ అంటూ ఓమాటు వీధి చివరకు మమ్మల్ని బెదరిస్తూవెళ్ళడం అడ్పడప్పుడు మాచిట్టికి అలవాటు. ఒకవేళ అలాగే యింకాస్తదూరంవెళ్లి తప్పిపోయిందేమో! అంటూ, నేను!, అయ్యో! ‘నీకు పిల్లలంటే అశ్రద్ధే’ అంటూ మాఅత్తగారూ! యిల్లాతలోనూటా అనుకుంట్లూ మొత్తానికి యింట్లోవాళ్లమంతా వీధిలో జేరాం! అప్పుడు మాకంటపడ్డ ఏవస్తువా మా చెవినిపడ్డ యేధ్వనీ, కూడా మాఆలోచన తీసుకోకుండా వృధాపోలేదు. మెల్లి మెల్లిగా యిరుగుపొరుగు వారొక్కరొక్కరే ఏమిటంటే యేమిటంటూ… గవడం మొదలుపెట్టారు. ఎవరికి తోచింది వారు తలోమాటా సాగించారు. అయ్యో సాయంత్రం మాచానమ్మా! ఇందాకా మాయింటికి వచ్చిందమ్మా! అంటూ రేమేమో చెప్పడం మొదలుపెట్టారు. అసలే మనసుతోచక కొట్టుకుంటూంటే అలాంటప్పుడు యీసోదులు మరింత తలనొప్పి పుట్టించాయి; కర్మంచాలక యేమన్నా యీ చికాకులో నోరుజారిందా యిహ కోపాలు, బాడింపులు, తంపులు. తరం కాదు. మహాతమకేగో అగౌరవంజరిగిందన్నట్టు. ‘అయ్యో చిలకలాటిపిల్లనమ్మా’

అని ఒకరు, 'వస్తువులేమైనావున్నాయా?' అని ఒకరు అదేవస్తుంది మరేంభయము లేదమ్మా, అని ఒకరు, అంటూంటే పిల్ల కనుపించక, యేమీతోచక యిదవుతుంటే నాకు, వీళ్ళమాటలు యేమర్థమవుతాయి! కాస్తయినా ఆలోచనవుంటేనా! వీళ్ళకి.

ఇంతలో కేమా 'రాము' గదిలోంచి అమ్మాఅని పిలిచిన పిలుపు వినబడింది. ఆ! ఆ! అంటూ ముందు నేనూ వెనక మిగిలినవాళ్లూ ఒక్క-మారుగా యింట్లోకి పరుగెత్తాము. ఏం! ఏమంచంలోనైనా వుందా! ఎక్కడ! ఏంచేస్తోంది! ఏది అని ఒకటే ప్రశ్నలు. వాడిమాట మేం వింటేనా!

ఇంతలో 'ఈబల్లమీదచూడు, పూపెట్టుకునే గాజుగోలెం, యెవరో క్రిందపడేశారు. నిష్కారణం బద్దలైపోయింది. యెంతోబాగుండేది. ఎవళ్లుచేసిన పనియిది' అన్నాడు, దానితో జరిగిన సంగతి అందరికీ బోధపడిపోయింది.— యిక్కడ ఏదో పరిశోధించ బోయిందో! తనదేదో ఒకబొమ్మని యీబల్లమీదపెడితేగాని, దానికితగిన గౌరవంజరగడం లేదని పెట్టబోయిందో! బల్లవొరిగి ఆ గాజు కాస్తా ముక్కలైపోయింది. చూస్తే కొడతారనేభయంచేత యెక్కడో దాక్కుంది. పాపం! ఆలేతమనస్సు! యెంతభయపడిందో! ఆక్షణాన్ని గాజుది కిందపడగానే యెంత అదిరిందో! యేవేపు నుంచి యెవరు పెద్దాళ్లువచ్చి చూస్తారో అని తర్వగా పారిపోడానికి యెంత తొందరపడిందో! వుంచిదేదోపాడు చేశానని నొచ్చుకొని కూర్గావుంటుంది.


విప్లవంకావాలి—విప్లవంతేవాలి.

దేశఔన్నత్యం పెంపొందాలన్నా
దేహారోగ్యంతో తులతూగాలన్నా

విప్లవంతేవాలి—విప్లవంరావాలి.

దేహంలో ఉష్ణరక్తాన్ని ఊరించి
విప్లవశక్తుల్ని కల్పించి-తత్వవిప్లవం
—తెచ్చిననాడు—
దేహారోగ్యానికి లోటుంటుందా!
జీవితోత్సాహానికి హద్దుంటుందా!
తత్వాన్ని తారుమారుజేసి
అమితబలాన్ని సృష్టించడంలో

స్వామిస్ 'అమృతప్రాశ'

అద్వితీయమైన రసాయనం.

అశ్విన్‌కుమార్ ఫార్మసీ - నర్సాపురం.


అయ్యో! వెర్రితల్లీ! అసలాబల్లే, అస్తవ్యస్తవుది.

ఓమాటెవరో ప్లీడరుగా రోకాయన ఒకటి రెండేళ్ళలో తనకేదోపెద్దవుద్యోగం అయ్యేటట్టు కనపడటంచేత ఇప్పటినుంచీ జాగ్రత్తపడదామని తన సామానులు యెవళ్ళద్వారానో వేలంవేయిస్తూంటే చూడ్డానికి వెళ్ళినమావాళ్లు ఉట్టిచేతులు వూపుకుంటూరావడం తమ ఆత్మగౌరవానికిలోటనిచెప్పి ఆరుతూపాయిలకు యీబల్లపాడి తమ వెనకాలేపట్టించుకు మరీ వచ్చారు. కొంచెంచెయ్యి ఆనిస్తేసరి వొరుగుతుంది. అసలు ఖరీదైనవస్తువ దీనిమీదపెట్టడం మాదేతప్పు: దానిని అన్నపాపం ఏమిటి! ఇల్లా అనుకుంటూనే యిప్పటికి నాలుగైదు మంచివి చక్క చక్కటివి ఆబల్ల పాలుచేశాం. మాబల్లకు చుట్టూనలుగురు నాలుగువేపులా కూర్చుని చేతులు మెల్లిగా ఆనించి రౌండు టేబిలు కాన్ఫరెన్సుజరపవలసిందేగాని! విడివిడిగాకుర్చున్నామా యేపాటి చెయివేసినా తలతప్పి తనమీదవి క్రిందికి తోసి కోపగిస్తుంది మాబల్ల.

లండనులో, గాంధిగారు వెళ్ళినప్పుడు జరిగిన రౌండు టేబిలు కాన్ఫరెన్సులో అయిన తీర్మానాలు అమలులోకి రావడంలో యే అభ్యంతరాలువున్నా మాటేబిలు తీర్మానాలుమాత్రం మర్నాడు అమలులో పెట్టకపోతే మా గాంధిగారు అన్నానికిరాక సత్యాగ్రహం ప్రారంభిస్తా

డు. (మాచిన్నవాడిపేరు గాంధిలెండి.) వాడితీర్మానాలు తరచు చాకొ్కని గురించో, చిన్నసైకిలునిగురించో అయి వుంటాయి. మాయింట్లో తరుచు యీ రాండు టేబిలు కాన్ఫరెన్సులలో 10,11 వరకు ప్రపంచమందలి అన్నిబాపతుల హాంశములు చర్చింపబడుతూ వుంటాయి. ఓః! యుద్ధాలేమిటి, సారస్వతాలేమిటి, సంగీతాలేమిటి అన్నీనీ. ఈ అసలు సంగతి (బల్లస్వభావం) తెలియనిది గనుక తన తప్పేయేదో జరిగిపోయిందని, పాపం బెదరిపోయి యెక్కడో దాక్కుంది చిట్టి! 'యింతలో మాఅత్తగారు అందుకుంది' 'నేనెల్లాగా అనుకుంటూనే వున్నాను. ఈకొంపలో ఒకవస్తువైనా మంచిది దక్కదని! ఆకాశిలోయేమో, మంచివంటూ అందరూ కొనుక్కుంటూంటే, పోనీ పిల్లలున్నకొంపగదా అని పడణాలెట్టి నేనూ ఒకటి కొనుక్కొచ్చాను. ఈసన్యాసికొంపలో దక్కనిస్తారా! చిల్లరలేకపోతే సోమిదేవమ్మని మూడుఅణాలు బదులిమ్మంటే ఝామాలోచించి మరీ యిచ్చింది. అయినాగాని పిల్లలున్నయింట్లో ముస్తాబు లెందుకమ్మా! నేను తెలియక అడుగుతాను! ఆపెట్టెలోది దానిలోనే వుండనియ్యవే, అమ్మా! అంటే గిజాయన్నా విన్నావా! నాకేం అనుభవించండి! రోజు కొకటి కొనుక్కోండి! సరే దానమ్మకడుపు యిదాయిరిగాని యిప్పుడు పిల్లసంగతేమిటే!' అన్నారు. ప్రస్తుతానికివచ్చాము! యెక్కడ చూద్దామంటూ మొహాలు చూసుకోవడం మొదలెట్టాం. ఇంతలో దోమతెర వేసిన మంచంలోనుంచి యేదో కొంచెముధ్వనివచ్చింది. ఇప్పటికి దానిమీద ౦, 6 సారులైన చూచివుంటాం! పొద్దున్నే అన్నిపక్కలూ, తలగడాలు, పరుపులూ, దానిమీదపేర్చి దోమతెరకప్పి వుంచడం అలవాటు ఏమిటూ! యిది చాలాసార్లుచూశామే అనుకుంటూ మళ్లీ చూస్తే యేమీలేదు. తలగడాలుమాత్రం చిందరగా వున్నాయి.

ఇంతలో మాగాంధి నిద్దరోస్తోందంటూ ఓళాలువాలాగాడు! ఏముంది! చిట్టి మా మాటలన్నీవింటూ ఓమూలనవ్వు,! ఓమూల యేడుపూ,! కళ్లు నులుపుకుంటూ తలగడా చాటునుంచి తలయెత్తింది. నాకు మడిబట్ట అన్నజ్ఞానమే పోయింది. అయ్యో! వెర్రితల్లీ అని ఒకదూకుతో చంకలోకి తీసుకున్నాను.

ఒసేవు దాన్నికొట్టకు సుమా! 'నన్ను చంపుకు తిన్నట్టే సుమీ' అంటూ మా అత్తగారు కళ్ళనిండా ప్రేమతో చేతులు జాపింది. ఎందుకంటే! చిట్టిది ఆవిడపేరే.





అబిసీనియా ఐంది—ఇక చైనా ఐతే ఈదురంతాలకు పురికొల్పేకీలకం ఎక్కడ?

# ఆఫ్రికాపంపకం

చదవండి, చక్కగా తెలుస్తుంది. కాశీపట్నపు కొండయ్యగారు చక్కనిశైలిలో వ్రాసిన ఉద్గ్రంథం.

300 పుటలు—10 పటములు.

వెల 12 అణాలు.

ఆంధ్రభూమి, వేపేరి, మదరాసు.

# భోగమా, త్యాగమా?

పైపై మాటలేగాని భోగమక్కరలేని దెవరికి? నిజానికి భోగి కానివాడు త్యాగి ఒక్కనాటికిని కాడు. అయితే భోగమనుభవించే శక్తిలేక శుష్కవైరాగ్యం బోధిస్తావు. ఎందుకీ వంచనం? ముందు భోగివికా. భోగార్హత కావాలంటే, యిదుగో. మా

# మకరధ్వజము

నీ జీవితాన్ని భూలోకస్వర్గాన్ని జేస్తుంది. ఇమిటేషనల జోలికి పోకు. తులం. రూ. 8—0—0.

మృత్యుంజయఫార్మసీ, బెజవాడ.